


**ముళ్ళపూడి వెంకట రమణ**

"శ్రీరస్తు శుభమస్తు కళ్యాణమస్తు; సర్వ సద్గుణ సహిత సౌభాగ్యమస్తు" అంటూ, ఉప్పొం[illegible] ప్రేమని ఆశీర్వచన రూపేణా ఉచ్చారణచేశారు సుబ్రహ్మణ్యంగారు, పద్మావతి నమస్కారం స్వీకరిస్తూ.

"రాజంటి మొగుణ్ణి పెళ్ళాడి పండంటి పిల్లల్ని కని వర్ధిల్లు తల్లీ!" అన్నది కామేశ్వరమ్మగారు.

"పార్వతీ పరమేశ్వరులవంటి వృద్ధదంపతులు-మీ నోటి మాట చలవని ఏదో.." అంటూ ఊహూఁ మురిసిపోయింది సూర్యకాంతమ్మగారు; ఆవిడ తమ్ముడు రాజు వేపు చూస్తూ.

తాళ్ళప్రమాణాన లేచారు సుబ్రహ్మణ్యంగారు - "చూశావే పిల్లా! నీతోపాటు నన్నూ ముసలాణ్ణిచేసి పారేసింది ఒదినగారు!...కిమ్మనవేం?...చెప్పు!" అంటూ భార్య కామేశ్వరమ్మగార్ని మోచేత్తో పొడిచారు.

కామేశ్వరమ్మగారు విసుక్కుంది "బావుంది. సరసం.—మరీ రోజురోజుకీ వెర్రి చేష్టలు ఎక్కువయిపోతున్నాయి. ఇదెక్కడి అల్లరమ్మా!. చిన్నా పెద్దా, సమయం సందర్భం లేకుండా! ఏదో శాస్త్రం చెప్పినట్టుంది......పెళ్ళికూతుళ్ల ముందర ఏమిటా మాటలు? మరీ ఇది కాపోతే..."

చిలిపిగా నెలిగాయి సుబ్రహ్మణ్యంగారి కళ్లు. "చూశారూ వదినా.. .. మా కాముడుందే - స్వతహాగా చాలా మంచిదే సుమండీ - ఏదో అప్పుడప్పుడు కొంచెం తిక్క—అస్తమానూ నన్ను ఇలా రాసి రంపాన పెడుతుందనుకు నేను!" అన్నారు సూర్యకాంతమ్మగారితో. ముసిముసి నవ్వులతో అటు తిరిగి తన భర్తవేపు చూసింది, సూర్యకాంతమ్మగారు. ఈ గొడవలతో సంబంధంలేనివాడల్లే ఆయన సావకాశంగా చుట్ట కాల్చుకుంటూ, గబగబా పేపరు చదువుకుంటున్నాడు.

మళ్ళా ఇటు తిరిగింది.

"ఏదో బాబూ! మీ నోటి చలవన మా పద్మకి మా రాజిగాడు మూడు ముళ్ళూ పడేస్తే.. ఏమనుకున్నారో గానీ వాడికి పద్మంటే పంచప్రాణాలూను. ఇది చూస్తే సవాలక్షగ్రంథం చదువుతుంది వాడిమీద" అంది - దూరంగా బంగారు తండ్రల్లే బాచాల కొంపల్లె కూర్చున్న రాజును చూస్తూ.

సుబ్రహ్మణ్యంగారి శ్రీమతి కామేశ్వరమ్మగార్ని అందుకుంది "ఆఁ! మీరు పిచ్చిగాని, దాని కిష్టమే ఉంటుంది - బావని కాదని ఇంకెవర్ని చేసుకుంటుందండీ— [illegible]కాపోతే సిగ్గు - పిచ్చితల్లికి"

"ఆఁ! చాల్లెద్దూ! కబుర్లకెక్కడికి లే - ఈ కాలం పిల్లలు మీకన్నా నాలుగాకులు ఎక్కువ చదివారు. 'ఫలానా మొగుడే' కావాలని ఢంకామీద దెబ్బకొట్టి చెప్ప గలరు తెలుసా! సిగ్గూ బొగ్గూ కుదరదు నిన్ను నాకిచ్చి కట్టేసినట్టనుకున్నావా ఏం?" అంటూ పద్మవంక చూశారు సుబ్రహ్మణ్యంగారు.

సరిగ్గా అదే సమయానికి పేపరు చదువుతున్న పెద్దమనిషి - పద్మ తండ్రి - మంచి హాసం చేశారు. తిరిగి చుట్ట నోట్లో పెట్టుకుని పేపరు తినడం మొదలెట్టారు

'పద్మ పేట్రేగిపోయింది' అనేవాళ్లు;- ఆక్షణాన పద్మ అన్నమాట ఎవరేనా పరాయివాళ్ళు వినివుంటే. నిజమే! పద్మ అన్నదిది—

"రాజుగాణ్ణీ, గీజుగాణ్ణీ నేను చచ్చినా పెళ్ళాడను. నేను అప్పారావుని పెళ్ళాడుతా. నాన్నగారు కూడా సరే అన్నారు" అని.

"అవ్వ హవ్వ!" అన్నది సూర్యకాంతమ్మగారు

తుళ్ళిపడ్డాడు పద్మతండ్రి.

కామేశ్వరమ్మగారు విస్తుపోయింది.

సుబ్రహ్మణ్యంగారు హాహాకారాలతో నవ్వటం ప్రారంభించారు.

ఆయన అంత హృదయపూర్వకంగా నవ్వి చాలాకాలం అయింది. ఆనవ్వుకి పచ్చగా దోసకాయవలె, పండిమీసాలతో నిండుగావున్న ఆయనముఖం ఎఱ్ఱగా అయిపోయింది. ఫాలభాగాన, కణతలమీదా రక్తనాళాలు ప్రస్ఫుటంగా కనబడ్డాయి. కంటనీరు తిరిగింది

కామేశ్వరమ్మగారు కంగారు పడిపోయింది. బెంబేలెత్తిపోయింది. "ఏం ఒహూ యిత్యప్రుమనిషమ్మా! - ఏమొచ్చినా చిక్కే-" అంటూ సుబ్రహ్మణ్యంగారికి గాలి విసరటం ప్రారంభించింది.

నవ్వునించి సుబ్రహ్మణ్యంగారు త్వరగానే తేరుకున్నారు. అందరి మనస్సులూ తేలికపడ్డాయి.

"కంగారు పడ్డావుటే కాముడూ!" అన్నారు సుబ్రహ్మణ్యంగారు "చూశావండి వదినా - మా కాముడికి నేనంటే ఎంత



ప్రాణమో! సీతాసావిత్రీ - సువర్చలా - సుబ్బారావుగారి ఎంకీ - మా కాముడు ముందు తీసికట్టే - ”

ఈ కొత్త ధోరణి ఎన్నడూ కనీవిని ఎరుగని సూర్యకాంతమ్మగారు కొద్ది కంగారు పడింది.

పండు తమలపాకు వంటి కామేశ్వరమ్మగారి శరీరం ఆపాదమస్తకం జలదరించింది. సంధ్యాసమయాన, ఎర్రని కాంతులతో వెలిగే ఆకాశఫలకాన సూర్యబింబంవలె, సిగ్గుతో కందిపోయి ఎర్రబారిన ఆమె విశాలమైన నుదురుపైన వెండిరూపాయంతటి కుంకుమ తిలకం ప్రకాశించింది పండిబారిన ఆమె శిరోజాలు ఆ అరుణరాగం ముందు పాలిపోయాయి పాతిక సంవత్సరాల క్రితం తొలిసారి సిగ్గుతో వాలిన ఆమె సుందర, సువిశాల నేత్రాలు, ఆనాడు ఆమెలో తను చూచిన కవితల అందం, తిరిగి, ఈక్షణాన, ఒకే ఒక ముహూర్తకాలంపాటు సుబ్రహ్మణ్యంగారికి గోచరించాయి.

క్షణకాలం ముగ్ధుడైపోయాడాయన - తన భార్య సౌందర్యం చూసి

“చాల్లెండి - ఎవరన్నా నవ్విపోయేరు” అన్నది కామేశ్వరమ్మగారు - చెంపకి చారెడున్న కళ్లని సొగసుగా వాల్చుకుంటూ.

పకపకనవ్వారు సుబ్రహ్మణ్యంగారు - నోరు తెరచుకుని ఆశ్చర్యంగా తనవంక చూస్తున్న పద్మవంక చూసి.

“ఏం పద్మతల్లీ - రేపు నీ మొగుణ్ణి ఇలాగే గసిరిపారేస్తావే నువ్వూనూ?”

పెంకెఘటం పద్మ.

“లేదు తాతా ... మంచివాడూ మొగుడు దొరికితే గసరను లే... రాజీబావలాటివాడు దాపరించాడా - గసరడం కాదు గదా, తంతానుకూడా” అంది.

“సిసలయిన ఆడదానివే నువ్వు.. నీమాట నెగ్గించుకోవాలిగాని...” అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

పద్మతల్లి కొంచెం చిరాకు పడింది ఈ ధోరణిచూసి. ఇక లాభంలేదు. “ఏమేపిల్లా! ఓ నీళ్ళుపోసుకేడుద్దాం - ఓ జడ ఏసుద్దాం ...లేపోతే కాఫీ చెంబులు తోల్చి లోపల పడేద్దాం అని లేదుగదా ... ఊహు పెద్దా పేరక్కలాగ తయారూ! తగుదునమ్మా అంటూ - చిన్నా పెద్దా లేకుండా - ఊఁ! కదలవేం?”

పద్మ కదిలే సూచనలేం కనబడలేదు. వాళ్ళనాన్న కేవలం ధూమానందస్వామివలె చుట్ట కాలుస్తూ తనలో తనే నవ్వుకుంటున్నాడు.

సుబ్రహ్మణ్యంగారు చిన్నచిన్న కలహాలు పుట్టించడంలో అందెవేసిన చెయ్యి. సమయంచూసి చిట్కా వేశారు చమత్కారంగా. “ఏవమ్మోయ్ వదినా! కుర్రకుంక - దాన్నంటావేం! అదుగో వెనకనుంచి భాగవతం ఆడించేది మీ ఆయన. అతగాణ్ణి అడుగు నిలేసి... ఏమయ్యా ధూమానంద స్వామీ!... ఏంకథ?...”

“అలా గట్టిగా అడగండి బాబూ... అలా అడగండి.. ”

ధూమానందస్వామి చిరునవ్వు ప్రచురించాడు.

ఛర్రున లేచి వంటింట్లోకి పోయింది సూర్యకాంతమ్మగారు బొమ్మ వేసం పతిస్తూ.

పద్మ కిలకిల నవ్వింది.

సుబ్రహ్మణ్యంగారికి గుర్తుకొచ్చింది.

“ఔనే కాముడూ.. మన సుబ్బులు పోలికలేదే పద్మకి?... లేకపోవడమేమిటి! ...అంతా అదేనాయె! కనుముక్కుతీరూ కట్టూ బొట్టూ మాట తీరూ—ఎటొచ్చీ పేరు తేడా అంతే.. !”

కథకి ఉపక్రమించే సూచనలు కనపడ్డాయి సుబ్రహ్మణ్యంగారిలో, కామేశ్వరమ్మగారికి.

“పనీపాటూ లేదా ఏమిటి మీకు - రైలు దిగి కథ మొదలెట్టారపుడే కబుర్లు కట్టిపెట్టి స్నానానికి లేవండి. కొంటెగా భార్య వేపు చూసి కన్నుమీటి ఏం ఎరగనట్టే రామదాసువేపు తిరిగారు. “ఏమోయ్! ఓ! రామదాసు పంతులూ! ఓ! ధూమానంద స్వాములూ! ఇంకోచుట్ట పట్టుకు నిక్కడకు రావయ్యా - కథ చెప్తాను. మా సుబ్బలక్ష్మి అచ్చ నీకూతురులాగే వుంటుంది. చిత్రంగా అయిందిలే దాని పెళ్ళి ”

రామదాసుగారు దగ్గరకు జరిగారు ఉషారుగా. పద్మ బాసింపెట్టి వేసుకూర్చింది శ్రద్ధగా.

“నేను లోపలకెడతా - మీరు కథలు చెబుతారో కచేరీలు చేస్తారో కానీయండి బాబూ” అని సాగదీసుకుంటూ లోపలికి

# ★ ప్రయోజకుడు ★

సాగిపోయింది కామేశ్వరమ్మగారు.

మంచినీళ్ళబిందె భుజాన పెట్టుకుని లోపలికొస్తున్న రామదాసుగారి తల్లి, కథ అన్నమాట వినబడగానే నిలబడిపోయింది.

"ఎప్పుడు రాక బాబూ! అంతా కులాసేనా? ఈ తరం రాకారుగాదు...అవును గానీ పట్టపగలు కథ చెప్పకుంటే పట్టపు రాజు వచ్చిపోతాడు. ఒక్కక్షణం ఉండు బాబూ" అంటూనే బిందె దింపి పట్టపు రాజుని భద్రంగా కొంగులో ముడేసుకుని బిందె పట్టుకు చక్కాపోయిం దావిడ, 'ఓ సూరీడూ ఏంచేస్తున్నావే' అంటూ.

ముసిముసి నవ్వుల్తో చుట్ట అంటించి పడక్కుర్చీలో సాగిలబడ్డారు సుబ్రహ్మణ్యం గారు. ఇటు రామదాసుగారూ, అటు పద్మా కూర్చున్నారు శ్రోతలుగా.

"అప లతగాడు రావడమే ఒక పెద్దగాలివానతంతుగా వచ్చాడు వూళ్ళోకి" అంటూ కథ మొదలెట్టారు అర్థ నిమీలిత నేత్రులై పొగను చూస్తూ.

"వాడెవడూ? ఎక్కడకొచ్చాడూ? ఎందుకొచ్చాడు? సరిగ్గా చెప్పవయ్యా" అన్నారు రామదాసుగారు.

"అదే ఏముందీ. నీ కూతురి పెళ్ళిసంగతి కదయ్యా మనం ఇప్పుడు గొడవ పడుతున్నదీ! నీ పెళ్లాం - రాజు కిస్తానంటుంది. నీ కూతురు మెయిలరు అప్పారావంటుంది. నువ్వు మా నేన కలహం నాస్తి అంటావు - ప్రయోజకుడని నువ్వనుకున్న వాడు దొరికే వరకూ. ఇంతకీ అంత ప్రయోజకుడైన వాడొస్తే నువ్విచ్చే దేమిటయ్యా? వాడే ఎగరేసుకుపోతాడు. నీ కూతురు వెంటపడుతుంది. అంచేత నేనసే దేమిటంటే ఆ రాజూ కాదు ఈ అప్పారావూ కాదు. బ్రహ్మ నిర్దేశించిన ఇంకో శోభనాద్రి ఊడిపడతాడు; డేగలా ఎగరేసుకుపోతాడు నీ కూతుర్ని."

"ఆ శోభనాద్రి బావుంటాడా?" అంది పద్మ.

"దేవుడు కలగచేసుకుంటే నీ ఆట లేమీ సాగవులే" అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

"ఆ వచ్చినవాడు బాగుండకపోతే తన్ని తగిలేస్తా వాణ్ణి" అంది పద్మ.

"అదుగో అదుగో! సరిగ్గా సుబ్బలక్ష్మి అంతే. సుబ్బలక్ష్మి తెలీదయ్యా, జగన్నాథం కూతురూ? ఇలాగే వాగేది కుండ పగలగొట్టినట్టు. చిలకలాటి మొగుడు దొరికాడు దానికి బతకనేర్చినవాడులే! బహు శాక్యము......అదే. అపుత్రాడున్నాడే, వాడురావడం రావడం గాలివాన తంతుగా వచ్చాడూళ్ళోకి. నేను పొలంపన్లమీద అప్పటికి వారంరోజుల క్రితమే ఆ వూరెళ్ళాను. రెండుసెల్లు బిచానా వేశానులే.

మరి కథ విను చెప్తా...

(సుబ్రహ్మణ్యేన ఉవాచః ఇతికథా ప్రారంభః)

"ఆ ఊళ్ళో-ప్రతి తెలుగు ఊళ్లోలాగే—మేడమీద తలఉన్న ప్రతి ఆసామీకీ, వాడికి ఉండుకునే ఆ యొక్క భార్యకీ, కొడుక్కీ కూతురికీ, ప్రతి రెండోమనిషి జీవితచరిత్రా కంఠతా పట్టేవల్లె వేస్తూంటేనే గానీ తోచదు. అందరూ కవులే! పోతన్న గారిని తల దన్నిన ఆసామీలే కవిత్వంలో. తెలిసిన కబురికి నగిషీలు చెక్కి రంగులు వేసి మరీ ఇస్తారు పక్కవాడికి. నేను రెండునెలలు పూర్తిగా బిచాణా వేశానక్కడ...అదే-నేను దిగిన వారంరోజుల్లో కామోనూ—రంగధాము డొకడు ఊళ్లో దిగాడని వదంతులు లేచాయి.

"అతిథి మర్యాదలు చేసే నిమిత్తం బయలుదేరాం ఒకతండా. బెహరా హోటేలుపక్కన ఇంట్లో దిగాడన్నారు వార్తాహరులు. పోయి చూదుంకదా, కృష్ణమూర్తిగారి కొడుకు సుందర్రావు పదేళ్ళ కిందటే కృష్ణమూర్తిపోయాడు. అతగాడు ఆస్తికన్న అప్పులు మిగిల్చి వెళ్ళాడు. అప్పటికి పన్నెండేళ్ళుంటాయి సుంద్రరావుకి పట్నం పోయాడు మేనమామతో...

"[illegible]న ఏమంచిదైతే ఊరుమంచిదన్నారు- వాళ్ళ ఏ వీళ్ళనీ మంచిచేసుకుని చదువూ సంధ్యా నేర్చుకుని నాలుగురాళ్లు తేవడం మొదలెట్టాడు పద్దెనిమిదో ఏటికే."

"ప్రయోజకుడైనాడందూ... స్వయంశక్తితో" అన్నారు రామదాసు పంతులుగారు శ్రద్ధగా.

"నాలుగు రాళ్ళంటే ఎన్నిరూపాయిలు తాతా...మరి ఇంటికి చాలేవి?" అంది పద్మ కళ్లు పెద్దవి చేసి.

సుబ్రహ్మణ్యంగారు సాగిపోయారు.

"ఇల్లేముందీ ఒంటిపక్షి అయిపోయాడుగా...ఇదుగో ఎంత ప్రయోజకుడైనాడయ్యాఅంటే, రెండేళ్ళ కిందట తిరిగి స్వగ్రామంవచ్చి అప్పులూ తీర్చేసి [illegible] పోయిన భూములు తిరిగి కొన్నాడయ్యా... ఆఁ! ప్రయోజకత్వం అంటే అదీ!...సరే...మేమంతా వెళ్ళాంగా—పలకరించాం



—మళ్ళా ఆ ఘూముల్ని కాలుకిచ్చి ఓ సెల ఇక్కడ కాలక్షేపంచేసి పోదామని ఒచ్చాట్ట—పట్నం విసుగెసి "ఆవకాయ, మాగాయ, మామిడిపండు తినాలని మనసు పోయిందండీ పోతే—నా అన్నవాళ్ళు మీవంటివారిమధ్య నాలుగురోజులు గడిపి పోవాలనుంది అంటూ అన్నాడు. కుర్రాడు చూస్తే దీపంలా వున్నాడు. ఆ యొక్క వినయం, ఆ వందనం, ఆ మాట ఒద్దిక—ఓహో! ఎన్నికైన కుర్రాడయ్యా"

"ఏం చదివాడేం" అన్నారు రామదాసు గారు.

"ఎలా వుంటాడేం "అంది పద్మ.

"చామనచాయ. కొస్త పొడుగనే చెప్పాలి. బక్కపలాచగా వుంటాడు. అందాలరాసి అనసుగానీ మొగతనంలో వుండే ఆకర్షణవుంది ఆ కుర్రాడిలో... కళ్ళున్నాయే కళ్ళు కళ్ళజోడు వెనకనుంచి చూసే ఆ కళ్ళలో అర్ద్రిత గోచరిస్తుంది కొద్దిగా. విశాలమైన నుదురు నూగుమీసం సరే పట్టవాసపు క్రాఫుజుత్తు, కళ్ళజోడూ రిస్టువాచీ కమామీషూ ఉన్నా యనుక్కో......ఆడదాని కేడువారాల నగలన్నారు ...ఇతగాడు ఏడువారాలకి ఏడురెళ్ళ పధ్నాలుగు జతలచొప్పున మారుస్తాడు ఓ! పరిమళాలు గుబాళించిపోతాయి జోళ్ళే ఓ చిన్నదుకాణం ఏర్పాటులో ఉన్నాయి ఛట్రాజనుకు నేవు సుమా నన్ను !...రామదాసూ—ఒక్కటి చెపుతా విను...నీవంటి సంసారి ఆ సమయంలో అతిగాడిని చూశాడా—దుబారా దివాణంలా వుందా వ్యవహారం...అనేవాడు"

"పోన్లే ఇప్పుడు వింటున్నానుగా. ఇప్పుడంటా—శుద్దదుబారా వ్యవహారమే..." అన్నారు రామదాసుగారు చుట్ట ఆర్పేస్తూ.

"నువ్వుఅనే డేమిటోయ్! అనాల్సిన వాళ్ళంతా అదివరకే అనేశారు. ఆ కుర్రాణ్ణి స్నానానికి వదిలేసి మేం బయటికొచ్చే సరికి గొల్లుమన్నారు—నాతిండా వాళ్ళు ఏకగ్రీవంగా.

"జోరుగా వుండే వ్యవహారం కుర్రాడిది" అన్నాడు అవధాన్లు కళ్లుమిటుతూ.

"జోరా జోరున్నరా! కాపోయినా అదేమిటోయ్ మరీ ఇదిగా పోతే—ఆ ట్రంకు చూశావూ—ఓ పాతిక జతలుండవూ గుడ్డలూ?" అన్నాడు జోగినాధం.

"జోళ్లోయ్! జోళ్ళు! జోళ మాట మర్చిపోయారు! రామరామ! అదొకబూటూ--అదొక కాభోలీజోడా-అదొక స్లిప్పానా—అదొక స్లిప్పరా..' అంటూ దండకం ప్రారంభించాడు—జోళ్ళ వివరాలు తెలిసి కొన్న కోదండరావు.

"అవన్నీ సరేకానీ—నాకు చిత్రం

దెక్కడయ్యా అంటే—వంటవాణ్ణి తెచ్చాడయ్యా, వంటవాణ్ణి! ఇదేమైనా సంసారి లక్షణమేనా అని?— వాళ్ళనాన్న బతికున్నప్పుడు ఎంతపొదుపూ! ఎంతపొదుపూ! ...గుట్టుగా వెళ్లబుచ్చాడు కాలం. అన్నారు జగన్నాథంగారు"

"రామదాసూ! ఇదీ ధోరణి! నాకు జాలేసింది సుమా రాకరాక కుర్రవాడు సొంత ఇంటికొస్తే—పరోక్షాన్నే అనుకో—ఇలా దుయ్యబడ్డటం నచ్చలేదు నాకు.

"ఏమయ్యా వాడికి వంటరాబోతే నువ్వు వండి పెడతావా?" అన్నాను నేను.

"మహారాజులా! సోలెడు బియ్యం పడేసే సాధుకేలేడా ఇక్కడ!" అన్నాడు జోగినాధం.

"అవధాని తగుల్కున్నాడు. చాల్లేవయ్యా—దత్తతకి నిన్న చెప్పకోవాలి ముందర. కబుర్లకేం తియ్యగా చెప్పా



ఇండియన్ సోప్ & టాయిలెట్రీస్ మేకర్సు అసోసియేషన్ సభ్యులు

# ★ ప్రయోజకుడు ★

డ్యూర్...! అంటూ.

"జోగినాథం మండిపడ్డాడు. పోవయ్యా! మనోవ్యాధుడు సవ్యంగా మాట్లాడేశా "...పోస్తే—నేను మాటే నా అన్నాను......నువ్వేదీ లేదుగా. ఇంతకీ ఎవ చెడిప్పినా కుర్రవాడు. డబ్బు దుబారా చేసుకుంటే చిప్ప చేతికొస్తుందనీ, వీడు మన కిషమూర్తి కుర్రాడనే నా ఇది.'

'అందరి ఇదీ అంతేనయ్యా! ముందు ముందు పెళ్ళి గట్రా చేసుకుంటే, కొంపా గోడూ కట్టుకేడిస్తే ఈ ఎత్తున తూగగలడా అని' అన్నాడు జగన్నాథంగారు.

'ఏమంయ్యోయ్! జగన్నాథం! పిల్లని గానీ ఇవ్వాలనుకుంటున్నా వేమిటి ఈ కుర్రాడికి?—ఎర్రగా బుర్రగా ఉన్నాడని మురిసిపోల్లావు సేవు!' అన్నాడు జోగినాథం.

'అబ్బో! జగన్నాథం కూతురు - సుబ్బు లయ్యా అది! అది మొగు [illegible]మ్మిస్తుంది తెలుసా!' అన్నాడవధాన్లు."

కామేశ్వరమ్మగారు లోపల్నించి ఫని యాల కాఫీ తెచ్చింది. సుబ్రహ్మణ్యంగారు కధ ఆపారు.

"సుబ్బులు పెళ్ళి సంగతో?" అందావిడ.

"చిత్తం...ఏం కలవండి..." అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

"బావుంది! నోరెత్తడం భయంగా ఉంది బాబూ ఈ మనిషిదగ్గర. ఆ కాఫీ తాగి గ్లాసిలా పారేయండి. తొరగా తోమి లే నీళ్లు తోలుపుతాను." అన్నదావిడ.

గ్లాసిచ్చి కధసాగించారు సుబ్రహ్మణ్యం గారు:

"వింటున్నావే పద్మా!......ఆ సుబ్బులుందే...అది నీలాటిదే. శుద్ధమొండిఘటం. లాకాయి లూకాయి మనిషి దానికి పనికి రాడు...ఉభయ గోదావరి జిల్లాలలోని మన్మధు లందరిలో ఒక్కడు కూడా నచ్చ లేదు తెలుసా దానికి? ప్రతివాడికీ ఒంక పెట్టేది...అంత ఆడది అది...సరేనయ్యా రామదాసూ!...ఏవిటి చెప్తున్నానూ... ఆ...అదే. మా గుంపు నలుగురూ ఆ సుందరావుని పట్టుకు ఏకి పారేశారు. సరే, మెల్లిగా అందరం బెహారా హోటలుకి చేరాం......బెహోరా హోటలు ఇడ్డెనకి ప్రసిద్ధి. పెసరట్లకి పెట్టింది పేరు...కాఫీ నాటురకం అనుకో...వరండాలోకి చేరాం అయిదుగురం......ఒక్కడికీ పనీ పాటూ లేదాయె. తిని తిరగటం మినహా. ఉద్యోగం పురుషలక్షణం అన్నారు గాబటి చదరంగం ఆడతారు వాళ్లు. నాకు రాదనుకో. చూడ్డం బాగా వచ్చు...సరే ఇద్దరు చదరంగానికి కూర్చున్నారు. మిగతా ఇద్దరూ సుందరావు ఆస్తి, ఆదాయవ్యయాల అంచనాలు వెయ్యటం ప్రారంభించారు. నేను ఇడ్డెనుల ఆరగింపు మొదలెట్టాను. ఐదో ఇడ్డెను మొదలెట్టబోతున్నాను. అయ్యరు ఊళ్ళో గోల ఏకరువు పెడుతున్నాడు.

"తెల్లని సిలుకు చొక్కా వేసుకుని, గ్లాస్కోపంచ గూడకట్టు కట్టుకుని, చక్కగా తల దువ్వుకుని, సిగరెట్టు పెట్టి, అగ్గిపెట్టె పట్టుకుని వచ్చాడు సుందర్రావు. స్నానం గీనం చేశాడేమో - నవనవలాడి పోతున్నాడు జేగురుపాడు వంకాయలాగ. హోటలుకి పాలేరు కుర్రాడు దారిచూపించాడు కాబోలు; వాడికి వో అణాకాసు ఇచ్చాడయ్యా. అంతే, ఇటు తిరిగి చిరునవ్వుతో పాకలోకి రాబోయినవాడల్లా— కొయ్యబారిపోయాడు. కారణం ఏమిటని అడగవేం?...వినూ...బురద రోడ్డుమీద పరుగెత్తే పాత లారీకి సడన్ బ్రేకు వేసినప్పుడు సంభవించే శబ్దంతో సరితూగగలిగినంత గట్టిగా కేరుతూ ఆశ్చర్యం ప్రకటించారు—అవధానులూ జోగినాధమూ జమిలిగా. ఆయొక్క శబ్దం విని జగన్నాథం, ఆయొక్క దృశ్యం చూసి సుందర్రావూ - అతన్ని చూసి నేనూ వరుసక్రమంలో ఆశ్చర్యపోయాం. అర నిముషం తరవాత జోగినాథం బొంయ్యిమన్నాడు! "ఆ పాలేరు వెధవకి నువ్వు అణా ఎందు కిచ్చినట్టయ్యా పంతులూ..." అన్నాడు కనిష్టపు గొంతుకతో. సుందరం గ్రహించాడుకధ. నవ్వాడు.

"'ఆఁ, పనిమల్లే నా కూడా వచ్చి దారి చూపించాడని ఏం తప్పా?"అన్నాడు అమాయకంగా. పాక అదిరేటట్టు నవ్వారు అందరూ. జోగినాథం జోరు హెచ్చింది.

'పాలేరాళ్ళందరికీ ఇలా అణాలు పారేస్తూ - 'తప్పా' అని అడుగుతావూ? - తప్పూ ఒప్పూ ఎవడిగ్గావాలయ్యా! రేపు చేతికొచ్చేది -"

"భవ్ నోరుముయ్యి"అంటూ జగన్నాథం గారు చేతిలోఉన్న కగటుని జోగినాథం నోట్లో పెట్టేశారు ... సుందరం మనస్సు చివుక్కుమంది అనుకున్నాను,. చిన్నబోయిన అతని మొహంచూసి.

"రావోయ్! రా! ఇదంతా మామూలే... పరవాలేదురా" అన్నాను నేను మహా పాత కాపయినట్టు. జోళ్లు గుమ్మంలోవదిలి లోపలికివచ్చి కూర్చున్నాడు సుందరం. మావాళ్ళకి రెండుకళ్లు చాలటంలేదు - అతన్ని చూడ్డానికి. అంచేత వాళ్ళదిపీళ్ళూ, వీళ్లది వాళ్ళూ ఎరువుచ్చుకుని మరీ చూసేస్తున్నారు చొంగలు కారుస్తూ.

"అయ్యరు ఇడ్డీ తెచ్చిపెట్టాడు సుందరం ముందు. 'వారికికూడా తెండి' అన్నాడు సుందరం; ఇడ్లీలు ముట్టుకోకుండా... మా చతుష్టయంలో చలనం కలిగింది. చిరునవ్వులుకూడా ఒలికాయి.

"'అశ్చే ఎందుకు సుందరంబాబూ! డబ్బు దండుగా' అన్నాడు జోగినాథం"

'వృధా వ్యయం కాదుటోయ్!'




కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14 అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
సౌత్ ఇండియా కెమికల్స్, ట్రావ్కత్ రోడ్, కోయంబత్తూరుకు వ్రాయండి.

'మేం పుచ్చుకున్నాం.'

'అదీకాక మేం ఎలాగాభోంచేస్తాంగా'

"మేము భోంచేస్తామండి - ఎలాగా" అన్నాడు సుందరం మహావినయంగా. ఆ తరువాత అందరూ కలిసి బ్రహ్మాండంగా నవ్వేరు.. నవ్వు పూర్తిఅయేసరికి అయ్యారు ఇడ్లీలు వడ్డించడం, అందరూ ప్రోక్షించి మొదటిముక్క నమలడం జరిగిపోయింది.

"'పెసరట్టు కాల్చనాబాబూ!' అన్నాడు అయ్యారు బేరంతగిలిన ఉషారుతో.

'నాకు ఉల్లిపాయవద్దు. కాని, అల్లం, పచ్చిమిరపా బాగా దట్టించండి' అన్నాడు అవధాని తక్షణం.

'నాకు మిరప వద్దయ్యోయ్! కారం పడదు. ఉల్లిపాయ బాగా తగిలించు'

"చూడయ్యరూ! నాకు పెసరట్టొద్దు గానీ, మళ్లా ఇడ్డీయేపట్రా దానిబదులు"...

"అయ్యా! రామదాసు పంతులుగారూ! .. ఇత్యాదయః" అంటూ పకపక నవ్వడం ప్రారంభించారు; సుబ్రహ్మణ్యంగారు.

పద్మమాత్రం రహీమని నిర్మొహమాటంగా ప్రశ్న వేసింది "మరీ మీరు నవ్వేస్తున్నారు గాదా - ఆ సుందరం అనేవాడు రావడానికి ముందు మీ రిడ్లీలు తినేస్తూ వాళ్లకిప్పించ లేదేం?" అంది.

రామదాసుగారు కళ్ళెర్రచేసి చూశారు పద్మవైపు సుబ్రహ్మణ్యం గారు నవ్వుతూ జవాబిచ్చారు. "బాగా అడిగావమ్మా. చెబుతా విను. నేనావూరొచ్చిన రోజునే అయ్యారుదగ్గర కాతా పెట్టడం - వీళ్ళని మేపడం జరిగింది. ఆ తరువాత మాటల్లో చెప్పేశాను.; 'మొహమాటం కి మన్నాస్తిః సుబ్రహ్మణ్యేన సన్నిధా' అంటూ అని. 'ఏమయ్యోయ్! నేను వూరికే బతిమాలలేను, మీకు కావల్సిందల్లా నిస్సందేహంగా పుచ్చుకోండి' అన్నాను. నాల్రోజులు కామోసు మామూలుగానే పుచ్చుకున్నారు.

"'ఏమిటో! మీచేత ఇలా బోలెడు వ్యయం పెట్టించడం మాకేం బావులేదు' అన్నా రొకరోజుని బ్రేవున తేనుస్తూ.

'దానికేముందయ్యా! నాకు లేనిరోజున మీరు పెడుదురుగాని. అంటే ఇపుడు మీకు లేదనికాదు...పోనీ మీకంత 'మకీ' యిదిగా వుంటే రేప్పొద్దుటినించీ మీరు నాకు పెట్టండి! మనలో మనకేమిటయ్యా! అన్నదమ్ములంటివాళ్ళం—' అన్నాను మర్నాడు వాళ్ళు రాలేదు. తరవాత వచ్చినా పుచ్చుకోడం మానేశారు. రేప్పొద్దున్న నిజంగానే నాకు పెట్టాల్సొస్తుందేమో నని వాళ్ళ భయం. అంతే - నేను మళ్ళా బతిమాల్లేదు సుమీ...'"

"అయ్యా సుబ్రహ్మణ్యంగారూ. మీరు మరోలా అనుకోవద్దు. మరదేదో అంది." అని సద్దియ్యబోయారు రామదాసుగారు.

"బావుందయ్యోయ్! అంటే మాత్రం తప్పేముంది! మనిద్దరికంటే అదే నయం. ఉన్నమాటంది. కానీలే. కథవిను.—సరే కాఫీలయ్యాక చదరంగం మీద పరచా పడ్డాడు సుందరం. ఆటమీద కబుర్లలో మా వాళ్ళ విషయం కనుక్కున్నారు. సుందరం



# ★ ప్రయోజకుడు ★

బియ్యేదాకా చదువుకున్నాట్ట. ఏదో చిన్న వర్తకం పెట్టి బాగుపడ్డాడు. కష్టపడి పైకొచ్చాడు కాబట్టే యిప్పుడు - వీలైనంత సుఖపడ్డానికి ప్రయత్నిస్తున్నాడేమోనని పించింది నాకు. 'నా' అన్నవాళ్ళు లేరు. ఏదో వున్న వూరుచూసి, సొంతకొంపలో నాలుగురోజు లుండిపోదా మనొచ్చాడట. అఁ!...ఇదీ కథ. ఈ కథ చెప్పేలోగా అతని సిగరెట్టుడబ్బాలో ఇరవై సిగరెట్లు


సకల దంత వ్యాధులకు

కోతిమార్కు నల్లపండ్లపొడి

ప్రతిచోట దొరకును.



నోగి అండ్ కో

87 ప్రైనాబజార్ రోడ్, మద్రాసు-1

బెజవాడ స్టాకిస్టులు: గ్రేట్ ప్రమోటింగు కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 60 గాంధీనగరం.





కేశ సంపదకు

రీటా

హిందూ దేశమంతటా దొరకును


ఉఫ్‌మన్నాయి. 'ముత్తంమీద వీలాగేనా గోల్డుఫ్లేకు బహు పరిమళమయింది సుమండీ' అన్నాడు అవధాన్లు డబ్బాలోంచి మరొకటి తీసి నోట్లోనూ మరో రెండు జేబులోనూ పెట్టుకుంటూ.' సాయంత్రానికి చెరువు గట్టునా, రచ్చబండదగ్గిరా, కరణంగారి అరుగుమీదా, ఈ రంగధాముడి విషయమై అత్యున్నత స్థాయిలో వాగ్వివాదాలు జరిగాయి. జోగినాథం, జగన్నాథం, అవధాన్లు, కోదండంతో కూడుకున్న చతుష్టయం కూడా ఈ చర్చల్లో పాల్గొంది. తీవ్రంగా నిరసించారు సుందరం పోకిళ్ళని. ఇలా తమందరికీ యిడ్లీలూ కాఫీలూ యిప్పించడం, తమచేత సిగరెట్లు తగలేయించడం-ప్రయోజకత్వం కాదన్నారు. బాగుపడి పైకొచ్చే లక్షణం సుతరామూ కాదన్నారు.

తమాషా ఏమిటంటే మర్నాడు పొద్దున్న నేను ఫలహారాహొటలుదగ్గర కెళ్ళేసరికి జోగినాథం, సుందరాన్ని - యింటికెళ్ళి పిల్చుకొచ్చాడు స్వయంగా. అందరం చేరాం. తిరిగీ యిడ్లీ - వ్యవహారం - కథా కమామీషూ ప్రారంభం అయింది. సరే ఆపైన చదరంగం. రెండాటల తరువాత డబ్బులమీద ఆట ప్రారంభం అయింది. చతుష్టయం నలుగురూ వరసగా ఆడారు సుందరంతో, ఆటకి పావలా చొప్పున. కాఫీలకి రూపాయి, పందేలకి రూపాయి ధారపోసుకున్న సుందరం, నవ్వుతూనే యింటికెళ్ళడం చూసి చతుష్టయానికి చిర్రెత్తుకొచ్చింది.

"చూశావోయ్ వాడికి! ఎంత నిర్లక్ష్యం! ఎంత నిర్లక్ష్యం!!" అన్నాడు అవధాని.

'నిర్లక్ష్యం అంటావేమిటోయ్! పొగరు - పొగరు!'

'ఇంకా మెల్లిగా అంటావేమిటి!'

"అయిన కొడికి డబ్బుగల్చి వాణ్ణిలా తిట్టుకున్నారు. నాకు నచ్చుమండింది సుమీ!

'మెల్లిగా అనకపోతే గట్టిగా అంటావయ్యా! ఒకవేళ వింటే ఆ కుర్రాడు రేపు రాడేమో!' అన్నాను. ఘర్రుమని లేచాడు జగన్నాథం 'మేమన్నదాఁట్లో తప్పేముందండీ? తనసత్తా ఎదరు సత్తె తెలిసి ఆడద్దూ? డబ్బులున్నాయని ఊహా ఎగబడ్డమే!' అని.

జోగినాథం అందుకున్నాడు చూశాను చూశాను. మూడు పావలాలు పోయాక యినా కళ్లు తెరుస్తాడేమో! ఆట మానేస్తాడేమోనని. అబ్బే!

'అవి పావలాలనుకున్నాడో చింతపిక్కలనుకున్నాడో' అన్నాడవధాని.

"ఏమనుకుంటేనేం! మర్నాడు ఇడ్లీలకి కాఫీలకి అంతా తయారయ్యారు. పైగా జోగినాథం బావమరదీ అవధాని మేనల్లుడూ కూడా వచ్చారు.

'అబ్బే! వాళ్లెందుకండీ—చద్దిన్నం తిన్నారు' అన్నారు యుగళంగా. సుందరం నవ్వాడు—

'అబ్బే పిల్లలుగదండీ'అని.

'వెర్రివెధవ—'అనుకున్నారు పెద్దలు.

మళ్ళా చదరంగం ఆడారు. సిగరెట్లు విరివిగా వెలిగాయి జోగినాథం, డక్కను పెట్టె పక్లీకున పెట్టేశాడు—ఎవడూ ముట్టుకోడనే ధీమాతో. సుందరం చిత్తుగా ఓడిపోయాడు నాలుగు పావలాలూ.

ఊరుగగ్గోలెత్తిపోతోంది—రోజూ అలా రెండురూపాయలు తగలవేసే రంగధాముణ్ణి గురించి. ఇంతే కాదు సుందరంగురించి ఘోరాతి ఘోరమైన పుకార్లు ప్రచారంలో కొచ్చాయి. ముష్టివాళ్ళకి అణా బేడా యిచ్చెయ్యడం, యాయవారం అయన్ని సుష్టుగా మేపి పైగా ఇంటికి పప్పులూ ఉప్పులూ ఇచ్చిపంపడం, పాకీ రాళ్ళకీ బడిపంతుళ్ళకీ చొక్కాలూ కంచెలూ ఇచ్చెయ్యడం వంటివి.

'నాకు ఆవకాయ చాలా యిష్టం' అన్నాడు సుందరం ఓనాడు. జగన్నాథంగారు ముందు కురికి చవకలో, మాగాయి, ఆవకాయి, మెంతికాయి నిమ్మకాయి వారి ఆడవాళ్ళచేత పెట్టించి యిచ్చేశారు. ఈ హడావుడిలో, రాకపోకలలో, సుందరం సుబ్బలక్ష్మిని చూడ్డం, పలకరించడం, జరిగిపోయింది.

గొల్లుమంది యావత్ప్రజానీకం ఈ వార్త విని. జగన్నాథంగారి సుబ్బులు సుందరాన్ని పెళ్ళాడుతుందని వార్తలు బయలుదేరాయి. నీలాటిరేవుదగ్గరా, నూతి చప్టాలచుట్టూ, సోమయాజులుగారి చావిట్లో, బహిరంగ సభలు జరిగాయి. పడకగదుల్లో దంపతులు కష్టసుఖాల బదులు సుబ్బలక్ష్మి సుందరీయం ప్రబంధపఠనం చేసుకునేవారు. సుబ్బులుని తమ తమ కొడుకులకి చేసుకుందామని ఆశలు పెట్టుకున్నవాళ్లు మండిపడ్డారు. 'ఈ పెళ్ళెలా జరుగుతుందో చూస్తాంగా' అన్నారు పెద్దలు.

'కులం గోత్రం సరిపోతేమాత్రం, కుర్రవాడికన్నా వాడేం జాడిచేశాడంట!" అన్నారు.

'డబ్బు స్వామీ డబ్బు! ధనమూలమిదం జగత్' అన్నారు.

'అఁ! ఏం డబ్బులెద్దూ! వెధవడబ్బు డబ్బుటయ్యా శాశ్వతం? కుక్కని తంతే




వసంతజ్యోత్స్న —రమేశచంద్ర, హైదరాబాద్.

# ప్రయోజకుడు

రాల్తుంది డబ్బు అన్నాడు ఉమ్మాయి.

"అంతే అంతే! మాటశాశ్వతం. హరిశ్చంద్రుడి కంత పేరెందుకొచ్చిందీ? మాట — డబ్బు కూడాపట్టికెళ్ళాడా ఏం!" అన్నాడు తుమ్మాయి.

'తగ్గవోయ్! అమాటకొస్తే హరిశ్చంద్రుడు పేరుమాత్రం మూటకట్టుకుపోయాడా? డబ్బు ఇక్కడేవుండిపోయింది — పేరూ ఇక్కడే వుండిపోయింది' అన్నాడు రణపెంకి జగ్గాయ్.

'రాలుగాయి వెధవా! ఎంత మాటన్నావ్!' అన్నారు ఉమ్మాయీ తుమ్మాయీ. మర్నాడు జగ్గాయి పట్నంలో పెద్దాసుపత్రి కెళ్ళాడు. — విన్నావా రామదాసూ!

ఇంక ఇటు చూస్తే పెంకి భడవా, సత్యభామా, దొరసానీ, గయ్యాళిగంప అనే నామాంతరాలు గల సుబ్బలక్ష్మి - అదేం చిత్రమోగానీ - సుందరాన్ని చూస్తే సిగ్గుపడ్డం మొదలెట్టింది! అమ్మయ్య బావున్నవాళ్ళు - ఇద్దరు ముగ్గురు హృదయాలూ అవీ సమర్పించబోతే వడి. తుప్పెక్కి ఆడిపోయింది 'అప్రయోజక వెధవా' అని మొదలుపెట్టి యిటు మూడు తరాలూ అటు మూడుతరాలూ ఆడిపోసింది. సుబ్బుల్ని చేసోడానికి ప్రద్యుమ్నుడో వాడి బాబు అర్జునుడో లేక మెత్తగా తిన్ని సిగ్గురా గల ప్రవేజకుడు ఏ మారీచుడో శిశుపాలుడో దిగిరావాలి అనుకునేవారంతా. వాళ్ళమ్మానాన్నా బోల్డు బెంగపడేవారు. అంతేగాదయ్యా మరీ! పెళ్ళీడుపిల్లా? గుండెల్లో కుంపటే అన్నారు. ఇటు దానికి చూస్తే ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆంధ్ర వీరయువకుల్లో ఒక్కడూ నచ్చడాయె. ఆఁ! అదుగో - అలాటి సుబ్బులు కొస్తా పట్నంనుంచి ఊడిపడ్డ సుందర్రావుని చూసి సిగ్గుపడ్డం మొదలెట్టిందంటే చిత్రంగాదూ. ఇతగాడిలో ఏం ప్రవేజకత్వం కనబడిందో ఆవిడకి! పైగా అక్కడితో అక్కుండా వాళ్ళింటో వంకాయకూరో, మామిడికాయ పప్పో ఏదో వోటిచేసి రోజూ సుందరం ఇంట్లో ఇచ్చొచ్చేది.

రానురాను జనం ఈవిషయంలో రెండు పార్టీలయిపోయారు. అయితే గియితే ఈ వివాహం ఆమోదించేవాళ్ళోకపార్టీ కూడదనేవాళ్ళు రెండోపార్టి - ఏదీ ఓ చుట్టందుకో రామదాసూ - చేబ్రోలు పొగాకో ఏమిటి - "

చుట్టంటించి ఒక్క నిమిషం ఆగి ద్విగుణీకృతోత్సాహంతో కథ సాగించారు సుబ్రహ్మణ్యంగారు.

"చివరకి పరిస్థితు లెలా పరిణమించాయంటే - ఆ పార్టీలవాళ్లు ఒకళ్ళ నొకళ్ళు తిన్నుకునేందుకు సిద్ధమయారు రహస్యంగా. గూఢచారిణులుకూడా బయల్దేరారు కామాక్షమ్మ సుబ్బులూ సుందరం మాట్లాడుకోడం చాలామాట్లు వింది. ఆవిడని చాలా నిరుత్సాహపరిచాయవి. ఆవకాయ, జగన్నాథం, నిద్రా, లేసులల్లిక, అనపకాయహల్వా గురించే వాళ్లు మాట్లాడుకునేవారు - ఇదివిరి వింటావిటె నీలాటిరేవులో.

హఠాత్తుగా పిడుగువంటి వార్త వచ్చిపడింది దాంతో జనం నిద్రాహారాలు వర్జించారు అందరికీ మతులు పోయాయి. దీన్ని గురించిన కబురతోటే ఏకాహాలూ సప్తాహాలూ జరిగాయి కొట్టుకోడానికి సిద్ధమైన రెండుపార్టీలవాళ్లూ ఈ దెబ్బతోటి ఏకాభిప్రాయానికొచ్చేసి స్నేహితులైపోయారు. ఎవరో కవి అన్నట్టూ, 'వెయ్యేల?' - ఆ వూళ్ళో పిల్లా మేకా, తాతా అవ్వా, రాయీ రప్పా కూడా ఏకమై, జాతిమత, ధనిక దరిద్ర, స్త్రీ పురుష, సత్ అసత్ విచక్షణ ఎంతమాత్రం లేకండా ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశారు.

'సుందరం ప్రతివెధవా, నిష్ప్రయోజకుడూ కాబట్టె చిప్ప చేతికొచ్చి తీర్తుంది; అంచేత సుబ్బుల్ని వాడికివ్వకూడదూ' అని. రామదాసూ! - ఇంతకూ అంతటి ఘోరమైన ఆ వార్త ఏమిటని అడగవేం? చెప్తా విను ఆ వార్త ఇది. 'సుందరం తున్నూరయికి ముప్పావలా అప్పిచ్చాడు' నవ్వకు నవ్వకు. తున్నూరయంటే ఎవరో నీకేం తెలుసు. ఊళ్లోవాళ్లనుకు చెబుతారు

వార్తవినగానే, 'అవ్వహవ్వ' అన్నారంతా సుందరంమీద జాలి పడారు. అతన్ని అసహ్యించుకున్నారు వెళాకోళం చేశారు. జోగినాథం, అవధానీ, కోదండం, సుబ్బులక్ష్మ తండ్రి జగన్నాథం, తెంపవగాడిపోయారు వార్త వినగానే. 'నాపరువు మంటకలిసిం' దన్నారు జగన్నాథం హుటాహుటిని సుందరం యింటికెళ్ళి మండిపడ్డా తనిమీద.

'ఏమండీ అంత తప్పా ఇవ్వడం!' అన్నాడు సుందరం అమాయకంగా.

'తప్పా' తప్పున్నరా! రామ రామ! — చూస్తూ చూస్తూ వాడికెలా యిచ్చావయ్యా! తిరిగి యిస్తాడనే?' అన్నాడు వెనకనే వచ్చిన జోగినాథం.

'ఎంతో కష్టంలో వుండి అడిగాడు - ఎందుకివ్వకూడదేం?'

'ఆమాత్రం మాకు తెలీదయ్యా? ఈ వూళ్ళో ఒక్క పిట - ఒక్క గింజ, వాడికి అప్పివ్వరు తెలుసా? తున్నూరయ అప్పులెగేస్తాడనే విషయం ఈ వూరి పాపాయిలక్కూడా తెలుసు.'

'ఇవ్వకూ అప్పివ్వలేదుకదా! వాడు తిరిగి తీర్చడని మీకెలా తెలుసు?' అంటూ అమాయకంగా ప్రశ్న వేశాడు సుందరం.

'తిమ్మన్న పేరు వేరే చెప్పాలా ఏమిటయ్యా! మొహం చూస్తే తెలీదూ! హవ్వ! వాడు నీకు అప్పు తీరుస్తాడూ! వేశాడులే టోపీ. తిలోదకా లిచ్చుకో సద్బ్రాహ్మడిని పిలిచి.'

సుందరానికి పౌరుషం రేకెత్తుకొచ్చింది.

'సరేలెండి. అందరూ ఇవ్వకపోయినా నేను యిచ్చానన్న విశ్వాసంతో నాది నా కిచ్చేస్తాడు' అన్నాడు.



"ఏటికెదురు"

చిత్రకారుడు: అ. పైడిరాజు (విజయనగరం)

# ★ ప్రయోజకుడు ★

'ఆఁ! ఇస్తాడిస్తాడు' అని వెక్కిరించాడు కోదండం.

'సుందర్రావు పంతులూ! వాడు నీకు తిరిగి ఆ ముప్పావలా అప్పు తీర్చేస్తే నా కుడిచెవి కోసిస్తా' అన్నాడు జోగినాథం.

'నీ కుడిచెవి నా కెందుకు?' అన్నాడు సుందరం.

ఈలోగా అవధాని వెక్కిరించాడు. 'ఒస్సే! చెవి కోసిచ్చేవాడివి నువ్వేనయ్యా! చేవంటే డబ్బు కాయి పందెం......ఏమ య్యోయ్! సుందరం!—కబుర్లు కాదు. నువ్వు గాని వాడిదగ్గర ఆ అప్పు వసూలు చేస్తే నేను రెండు రూపాయలు పందెం ఓడిపోతా. ఇందుకు సాక్షి సుబ్రహ్మణ్యం గారే.' అంటూనే రెండు రూపాయిలు నా చేతిలో పెట్టాడు. సుందరం పకపక నవ్వి 'సరే కానీండి' అన్నాడు.

ఈమాటు జోగినాథం బెదిరించాడు. 'ఓడిపోతావు సుందరం. మా నుకో నీ పందెం. లేకపోతే నేను కూడా కాస్తా' అంటూ.

'కాయండి. ధైర్యమైన వాళ్ళంతా కాయండి. చేతనైనంత కాయండి' అన్నాడు సుందరం.

'అప్పు వసూలు చెయ్యడాని కాఖరు రోజు పౌర్ణమయ్యోయ్! ఇవాళ సప్తమి. జ్ఞాపకముంచుకో.' అంటూ జోగినాథం మూడు రూపాయిలూ, కోదండం మూడు రూపాయిలూ కాశారు.

'చూడు సుందరం! నువ్వు కుర్రాడివి. ఏదో నిన్ను వెర్రివాణ్ణిచేసి డబ్బు దోచుకోడం నాకు సుతలామూ ఇష్టం లేదు. కానీ నీకు నీతిపాఠం చెప్పడానికి నేను కూడా కాస్తున్నా. అయిదు రూపాయిలు. సుబ్రహ్మణ్యంగారూ!—ఇంటికెళ్ళి డబ్బు తెచ్చిస్తా' అన్నాడు జగన్నాథం. ఈలోగా కబురందుకున్న కరణంగారు రెండూ, మునసబుగారు మూడూ, జగ్గయ్య పాపలా తెచ్చారు పందేనికి."

చుట్ట కొంచెం ఘాటుగా పీల్చి అవతల పారేశారు సుబ్రహ్మణ్యంగారు. గొంతు సరి చేసుకున్నారు.

"రామదాసూ! చేసిన పాపం చెబితే పోతుందంటారు. అణా డబ్బులకి గోల్లుమనే పల్లెటూర్లో రూపాయిలకి రూపాయిలు ఇంతమంది పందెం కాసేస్తూంటే నాకూ మనసుపుట్టింది సుమా! 'నేనో రూపాయి కాశాను సుందరం' అన్నా జంకుతూ. పందాలు మొత్తం పదహారుంబావలా చేరింది నా దగ్గరకి. సుందరం వెంటనే లోపలకెళ్ళి, పదహారుంబావలా తెచ్చి, నా దగ్గర ముడు పుంచాడు - ఆనక పేచీలు రాకండా.

"ఊళ్ళో ఊసుపోని వాళ్ళందరికీ ఊపారు హెచ్చింది. తుమ్మాయి బహు జాగ్రత్తగా తిరుగుతున్నాడు, సుందరానికి మొహం చాటేస్తూ. సుందరం మాత్రం నిర్వి చారంగా పూలరంగడల్లే నిశ్చలంగా తిరిగే వాడు. మామూలుగానే బేహారా పాటలు, చదరంగం, తతంగం సాగిపోతోంది. అంత కన్న మామూలుగా సుబ్బులొస్తూ పోతూ వుంది సుందరం ఇంటికి...


అంతా బావుందిగానీ, యీ చివరిది ఎవ రికీ నచ్చలేదు. ఏది-ఈ సుబ్బులుకి సుందరం మీద మోజు. 'ఇదంతా అసలు జగన్నాథం దగ్గరుండి సాగిస్తున్నాడు.' అన్నారు పెద్దలు. ఓనాటి సాయంత్రం కరణంగారి అరుగుమీద పేకాట సందర్భంలో జగ న్నాథాన్ని నిలేసి అడిగేశారంతా. 'ఏమయ్యోయ్ నీ కూతుర్ని ఆ పూలరంగడి కిస్తావనుకుంటున్నారు ఊళ్ళో. నిజమా ఏమిటి కొంపతీసి!' అని.

తారాజువ్వలా లేచాడు జగన్నాథం:— 'ఎవడన్నాడయ్యా! అసలు అన్నదెవడూ అంట. వాడిది గుండా చెరువా! ఏమ య్యోయ్! ఒకటే లెక్క. నా కూతుర్ని పాలేరాడికిస్తే ఇంకా సుఖపడుతుంది. చూసి చూసి ఈ మిడిమిడి రంగడికా యిచ్చేది నేను! నిష్ప్రయోజకుడు. కానీ దాచు కోడం చాతకాదూ; పైగా ఆట రాక పోయినా పెద్దాళ్ళతో చదరంగం ఆడి పందేలుకూడానూ! పోన్లేవయ్యా. అవన్నీ వదిలెయ్. ఆ తుమ్మాయిని - ఆ దగుల్బాజీ తుమ్మాయిని, నమ్మి ముప్పావలా అప్పిచ్చిన వెంగళాయిని నా అల్లుడుగా చేసు కుంటానూ! చూసి చూసి!-పాపలా! అర్ధా! ముప్పావలా అయె!' అంటూ చిన్న కథా కళీ నృత్యం చేశాడు.

అంతవరకూ నిరాహారంతో పరితపిస్తున్న ఆ వూరిప్రజలు పథ్యం పుచ్చుకోడం ప్రారంభించారు ఆ రోజునుంచి - సుబ్బ లక్ష్మిని సుందరాని కివ్వడం కల్ల అనే ధీమాతో, ఇంక తుమ్మాయి కథకూడా తేలి పోతే నిద్రకూడా పోవచ్చు. ఆయెుక్క వానచినుకోసం నోరు తెరుచుకూచున్న ముత్తెపు చిప్పలాగా, గడువురోజు పౌర్ణమి కోసం జనం ఎదురుమాడ సాగేరు.

'వేయికళ్ళతో కనిపెట్టి చూశేవారు తుమ్మాయి రాకపోకల్ని. సుందరం తుమ్మాయి ఇంటికెళ్ళనే వెళ్ళడు. ఓరోజు సుందరం షికారు బయర్దేరాడు. ఓ సందుమలుపు తిరిగేసరికి ఆ సందులోనే ఒక ఇంట్లోనుంచి బైటికొస్తున్నాడు తుమ్మాయి. సుందరాన్ని అల్లంత దూరంలో చూడగానే పులిని చూసిన లేడల్లే ఛెంగున పరిగెత్తాడు. సుందరం తరిమాడు. ఇద్దరూ కలిసి బోల్డు సందులంబట పరిగెత్తారు శివాలయం దగ్గర కొచ్చేసరికి సుందరం అలిసిపోయి ఇంటి దారి పట్టాడు; తరమడం మానేసి.

కళ్ళుమూసుకు పరిగెత్తుతున్న తుమ్మాయి మాత్రం శివాలయం చుట్టిరావాలని అనుకో కండా, హఠాత్తుగా ఆ సందు మొనలో సుందరాన్ని ఢీకొన్నాడు. ఇంక పరిగెత్త దానికి వీల్లేదాయె. [illegible] మీది కెక్కిపోయి చూస్తున్నారు దొమ్మర



సాని గారడీ చూసినట్టు. జగన్నాథంగారు శివాలయం గోడమీద కూచుని గుకు మిటకరిస్తున్నారు.

'ఏవండోయ్ సుందరంగారు! నమస్కారం! ఎక్కడికి బయల్దేరారు? షికారు కాబోలు - హ్హ హ్హా......!' అన్నాడు తుమ్మయ్య - అప్పుడే సుందరాన్ని చూసినట్టు

'నమస్తే' అన్నాడు సుందరం నిశ్చలంగా.

'ఖులాసేనా?' అన్నాడు తుమ్మయ్య యథాలాపంగా

'ఆ! ఖులాసాయే మీరు ఖులాసాయేనా?'

ఏడుపుమొహం పెట్టాడు తుమ్మయ్య 'ఏమిటోనండి ఏం ఖులాసా! వంట్లో చూస్తే బాగులేదు శీఘ్రవాతం! అడుగుతీసి అడుగెయ్యలేకపోతున్నా ఇంట్లో చూస్తే ఆవిడకి జ్వరం. పిల్లలకి కురుపులు బియ్యపు గింజ లేదు. అయ్యా! ఏం చెప్పమన్నారూ! ఇం అటు చూస్తే మామిడితోట అప్పుడే పండుమొఖం పట్టింది. దొంగ భయం పక్షి భయం అయ్యా! ఆ పండు మిగల ముగ్గిలోగా దింపాలి— అమ్మాలి ఇంట్లో పొయ్యిమీద కుండ ఎక్కాలి,'

'అయ్యోపాపం!' అన్నాడు సుందరం

'ఎంత మాటెంతమాట! హిహిహ్హి— సుందరం బాబూ! వయసుకి చిన్నయినా ఘనమైన మనసు బాబూ నీది ఎంతదయ! ఎంతదయా! అచ్చం ముమ్మూర్తులా మీ తండ్రి కిష్టమూర్తిగారిని పోలావు. దచ్చి స్వర్గాన్నున్నాడు మహారాజు. ఏమిటో! ...ఆఁ! అన్నట్టు చూడు బాబూ! నీకు గుర్తుందో లేదో గానీ నా కుంది సుమీ! అహర్నిశలూ నిద్రపోను నేనూ మా ఆవిడా వూహూ ఒకటే ఇదైపోతూవుంటాం మీ ఇది తల్చుకుని ఆఁ! చూడు బాబూ! తెలుసునా సంగతి? మరేం లేదు; కూలీల్ని మాట్లాడాను, ఒక్క మూడురూపాయలిప్పిస్తివా—అది వాళ్ళకిచ్చి దాన్ని పారేసి పండు దింపించేస్తే, పట్నం పంపిస్తా అమ్మకానికి. చేతికొచ్చిన కూడు చెడిపోతూంటే మనసొప్పుతుందా బాబూ మరి? మరోటి పట్నంనుంచి డబ్బొచ్చేదాకా నువ్వాగక్కర్లేదు. బాగా పండబారిన పళ్లు ఒకవంద ఏరి, ఈ ఊళ్ళో, నీకళ్లెదురుగుండా అమ్మి పారేస్తా. నీడబ్బు నీకు పువ్వుల్లో ముడిచి యిచ్చేస్తా. బాబ్బాబు. ఈసారి కాదుకో! నాతండ్రి నాతండ్రి"

అంటూ ప్రాధేయపడ్డాడు తుమ్మయ్య.

ఒక్క క్షణం ఆలోచించాడు సుందరం.

ఇటు చూస్తే దీనావస్థలో ఉన్న తుమ్మయ్య అటు చూస్తే తనవంక ఆత్రుతగా - తన జవాబుకోసం - ఎదురు చూస్తున్న అశేష ప్రజానీకం.. బుద్ధుడు గుర్తుకొచ్చాడు హామ్లెట్ కనపడ్డాడు...అటా ఇటా? ఇటా అటా...

"గబుక్కున జేబులో చెయ్యి పెట్టి మూడు రూపాయలూ తీసి తుమ్మయ్య చేతిలో పెట్టేశాడు. చూస్తున్న జనానికి 'హా' అనడానికి కూడా ఓపిక లేకపోయింది.

తుమ్మయ్య అందరికన్నా ఎక్కువ ఆశ్చర్యపోయాడు. తక్షణం స్తుతివాక్యాలు ప్రారంభించాడు 'సరే మీరు ఇంక వెళ్ళండి పళ్లు దింపగానే నాకు డబ్బుమాత్రం ఇచ్చెయ్యండి' అంటూ చక్కా పోయాడు సుందరం. ఆరోజు ఆవూరి చరిత్రలో చెప్పుకోదగినరోజు. జనం విరగబడి నవ్వారు విమర్శించారు వెయ్యిందాల తిట్టుకున్నారు ...ఏదో సామెత చెబుతారు చూడూ - ముప్పావలా కోడిపిల్లకి దిష్టితగిలిందని, మూడున్నర ధర చేసే పందిపిల్లని దిగదుడిచాడట ఎవడో, సుందరాన్ని శుద్ధ వెఱ్ఱివెంగళాయగా జమకట్టేశారు జనం. ఇది జరిగింది నవమినాడు...

దశమి ఉదయాన చదరంగం బల్లదగ్గర తమాషా జరిగింది. అంతవరకూ రోజూ ఓడిపోతున్న సుందరం ఆవేళ జగన్నాథం దగ్గర పావలా గెలిచాడు. మళ్లీ ఆడి ఇంకో పావలా ఓడిపోయాడు జగన్నాథం. తరవాత మిగతా ముగ్గురూ తలో మూడేసి ఆటలూ ఆడి మూడేసి పావలాలు ఓడిపోయారు సుందరం చదరంగంలో తమని గెలవడం ఏమిటని బోలెడు కోప్పడిపోయారు వాళ్ళు. పట్టుదలకి మళ్ళీ మధ్యాహ్నం వేశారు ఆట.

సాయంత్రం చీకటిపడేసరికి నాలుగు రూపాయలు గెలుచుకున్నాడు సుందరం.

జగన్నాథాది చతుష్టయం ధోరణి మారింది. వాళ్ల చిరునవ్వు హరించిపోయింది ఊళ్లోకూడా సద్దుమణిగింది. జనం చిరాగ్గా ఉన్నారు

ఏకాదశినాటి ఉదయం మధ్యాహ్నం కూడా ఒక్క ఆటపోకుండా నలుగురినీ గెలిచాడు సుందరం. సుందరం ఆవాళ సంపాయించింది ఏడున్నర.

జోగినాధానికి వేడెక్కింది అవధానికి ఏడుపొచ్చింది. జగన్నాథం జోరుతగ్గింది. కోదండం కంగారుపడ్డాడు.

ద్విగుణీకృతమైన పట్టుదలతో ద్వాదశినాడు కూర్చున్నారు ఆటకి. ఊరిపెద్దలంతా ప్రేక్షకులుగా వచ్చారు. తాగిన కోతుల్లే తంటాలాడిపోతున్న చతుష్టయాన్ని టకటకలాడించి పారేశాడు సుందరం ఇచ్చే ఆట కట్టేవాడు సాయంత్రానికి మరో ఎనిమిది రూపాయలు ఒడేసి పుచ్చుకున్నాడు.

జనానికి ఏం చెయ్యాలో తోచలేదు. చూసి చూసి చప్పట్లు కొట్టడానికి మనసు రాలేదెవ్వరికీ.

'అసలీ సుందరం ఎవడు?'

'ఇంత ఆట ఎక్కడిదయ్యా వీడికి!'

'గత ఎనిమిది రోజులుగా, ఆట పేరు చెప్పి రూపాయీ, కాఫీ సిగరెట్లకి ఇంకో రూపాయీ—మొత్తం రోజుకి రెండు రూపాయిల చొప్పున, ఎనిమిది రెళ్లు పదహారు రూపాయిలు వాడికి నష్టం అయిందనుకో. అయితే మొన్న, నిన్న, ఇవాళ, కలిసివాడు మనదగ్గర గెలిచిన మొత్తం పందొమ్మిదిన్నర రా. వీడిదుంపదెగా! నిముషాలమీద ఆటకట్టి పారేస్తుంటేనే! మతిపోగొట్టేస్తున్నాడాయె!

'ఉద్దండుడిలాగే ఉన్నాడే చూస్తే!' అన్నాడు జోగినాథం

'ఎలాగేనా గడుసు బుఱ్ఱ సుమీ...' అంటూ సాగదీసుకున్నాడు కోదండం.

"నాకు మతిపోయింది"అని బాహాటంగా ప్రకటించాడు అవధాని.

అదేముక్క అందరూ విడివిడిగా అనుకున్నారు.

త్రయోదశి తెల్లవారింది కోలవకి నీళ్లకెళ్ళిన వంటవాడు, తుమ్మయ్య మామిడిపళ్లు బళ్లకెత్తించి పట్నం పంపించబోతున్నాడని చెప్పాడు—పరుగునవచ్చి సుందరంతో.

పొద్దున్నే పనికట్టుకుని పదిమందినీ పిలిచి వచ్చింది సుబ్బలక్ష్మి తల్లి—"మా యింటికి పసుపుకుంకానికి రండి"అని.

నాకు అంతుచిక్కలేదు. ఆశ్చర్యం వేసి - జగన్నాథంకోసం బయలుదేరాను. అతగాడు, పొలంనించి ఇంటికొస్తున్నాడు. ఇద్దరం కలిసి కోలవవడ్డుకి వచ్చేసరికి తుమ్మయ్య మామిడిపళ్ళబండి పట్నం బయలుదేరుతోంది. పెద్దకొడుకుని బండికూడా పంపుతున్నాడు.

మేం నవ్వుకున్నాం తుమ్మయ్ తెలివికి.

ఇంతలో హుటాహుటిని సుందరం వచ్చేశాడు - సిగరెట్టు కాలుస్తూ. తుమ్మయ్య కంగారుపడ్డాడు. మేం దగ్గరికి వెళ్ళాం.

'దింపవయ్యా! పళ్లుదింపు వందపళ్లు ఇక్కడే అమ్మి నా డబ్బు నాకిస్తానన్నావుగా' అన్నాడు సుందరం. తుమ్మయ్య వసిగాడు.

'తొందరపడకు సుందరంబాబూ! బహు కుటుంబీకుడిని. కొంచెం జాలి చూపించు. పళ్లు పట్నంలో అమ్ముకుంటే నాలుగు డబ్బులు ఎక్కువ ముడతాయి. ఈ పల్లెలో ఏంగిడుతుంది చెప్పు, దానికి అమ్మకం లేక? నాకాట వినుబాబూ ఒక్కరవ్వ అను.

# ★ ప్రయోజకుడు ★

సాయంత్రానికి నీ డబ్బు పువ్వుల్లో పెట్టి నీకిస్తా.

'తుమ్మాయిగారు ఇంక మనం ఇందు గురించి వాదించుకోవద్దు...మొదట అనుకున్న ప్రకారం పండపళ్లూ దింపండి; అనకేబండి వదుల్తాను.' అన్నాడు సుందరం.

తుమ్మాయి మళ్ళీ ప్రయత్నించాడు; కాని ఆటసాగలేదు. గోవిందా! అంటూ పండపళ్లు - బాగా ముగ్గినవి - తీసి ఓగంప కెత్తి కూలాడి నెత్తిన పెట్టించాడు.

'పద నేనూకూడా వుంటా. అమ్మించు' అన్నాడు సుందరం.

'చాలా చిత్రంగా ఉందే కుఱ్ఱడి వ్యవహారం! మొత్తంమీద వ్యవహారతా దక్షుడల్లే నే ఉన్నాడే'...అన్నాడు జగన్నాథం కొంచెం ఆశ్చర్యంతో.

ఊళ్లో ప్రవేశించాం మెల్లిగా.

'మావిడి పళ్లు మావిడిపళ్లు. 'రసాలు... ఆరముగ్గినవండి ఆరగించండి' అంటూ కేక వేశాడు కూలీవాడు. వాడి వెనక తుమ్మాయీ, సుందరం, ఆవెనక నేనూ జగన్నాథం నడుస్తున్నాం. ఊరు నడిబొడ్డుకి వెళేటప్పటికు ఓ చిన్నగుంపు తయారయింది-మాకూడా.

పళ్లు కొనటానికి ఎవడూ ముందుకు రావటంలేదు. అందరూ వింత చూస్తున్నారు - ఆత్రుతగా. జగన్నాథంగారిల్లు సమీపించేసరికి 'ఏయ్, మామిడిపళ్ళూ!' అంటూ గావుకేక పెట్టింది సుబ్బులక్ష్మి గుమ్మంలో నుంచుని

"బావుంటుందా సుబ్బలక్ష్మి?" అంది కథ వింటున్న పద్మ, సుబ్రహ్మణ్యంగారి వేపు కళ్ళు సన్నంగా చేసిమూస్తూ.

"అడగాల్సినచోట అడగాల్సిన ప్రశ్న వేశావు తల్లీ!" అంటూ విరగబడి నవ్వారు సుబ్రహ్మణ్యంగారు. "సన్నగా పొడుగ్గా ఉంటుంది సుబ్బలక్ష్మి. గుండ్రని మొహం' కొట్టొచ్చే ముక్కుకి ఎడాపెడా పకాపకా నవ్వే పెద్దకళ్లు కళ్ళనిండానూ, చుట్టూనూ, అలుక్కుపోయిన కాటుక. ఆపైన దీప వంటిబొట్టు, సన్నని, చక్కని పెదిమలు. సైజువారీగా గుచ్చిన ముత్యాల సరమల్లే పొందికగా అమరి తళతళలాడేపలువరుస... ఆః ... నవ్వినప్పుడేం, - నవ్వినప్పుడూ ఆ యొక్క గులాబీరంగు లేతచిగుళ్ళూ వాటి కింద ధవళదంతాలూ, చిదిపితే పాలుగారే చెంపలమీద, కనీ కనపడనట్లు రెండు సొట్టలూ, వంపుతిరిగిన సన్నని పెదిమలూ, ఈ మొదలైన యావత్తూ సరంజామా వాటి వాటిపనులను అరక్షణం చేసేస్తాయి. ఆడది విస్తుపోతుంది ఆనవ్వు మాసి మొగాడు పిచ్చెత్తిపోతాడు. అన్నట్టు మర్చిపోయాను. అవేళ తలంటిపోసుకుంది. ఆ పిల్ల తాలూకు ఉంగరాలజుట్టు మహాపొగరుగా అల్లరిచేసేస్తోంది గాలిలో ఎగురుతూ. పొడుగ్గా ఆజుత్తు పిఱ్ఱలవరకూ దిగిపోయింది. అయిందా .. ఇంక కంఠందగ్గరికొద్దాం ... కంఠం ఎలా ఉందంటే..."

రామదాసుగారు కొంచెం గట్టిగా గొంతు సవిరించుకున్నారు పొడిదగ్గుతో. "హిహిహి...పంతులుగారు కవిత్వంలో పడిపోతున్నారు...కథ చెబుదురూ...హిహిహి" అన్నారు.

రామదాసుగారిమనసులో అసలు సంగతి గ్రహించారు సుబ్రహ్మణ్యంగారు. కొంటెగా నవ్వి కథ ప్రారంభించారు:

"ఆ. ఏం చెబుతున్నాను?...అదేఅదే... ఆ జగన్నాథంకూతురు సుబ్బలక్ష్మి గుమ్మంలోనుంచుని మామిడిపళ్లు కేకేసింది.

కొయ్యబారిపోయారు జగన్నాథంగారితోపాటు యావన్మందినీ. తుమ్మాయి నివ్వెరబోయాడు. నోట మాటరాలేదు ఎవరికీ ఈ అనుకోని సంఘటనవల్ల.

'ఎలాగ పండ?' అంది సుబ్బలక్ష్మి ధైర్యంగా.

'నాలుగు రూపాయల పావలా అండి. ఒక లేధర.' అన్నాడు సుందరం అందుకుని. సుబ్బలక్ష్మి సిగ్గుతో తలవంచింది. లోపలికి వెళ్ళింది 'అమ్మా! నాలుగుంబావలాయే నట' అంటూ.

అందరం ఊపిరి బిగబట్టి చూస్తున్నాం. సుబ్బలక్ష్మి బయటికివచ్చింది అందర్నీ ఓమాటు కలియచూసింది. నిర్లక్ష్యంగా తల తాటిస్తూ 'ఏయ్ అబ్బీ! గంపలో ఉన్నవి వందేనా?...అయితే తెచ్చి లోపలపొయ్.' అంది. క్షణాలమీద జరిగిపోయింది అంతా.

మెస్మరైజు అయినవాడివలె జగన్నాథంగారు స్వంతఇంటి గుమ్మం ఎక్కారు. ఈలోగా తుమ్మాయి డబ్బుకోసం చెయ్యి చాచాడు. కాని సుందరం ముందుకిదూకి, తన చెయ్యి ముందుకుజాచాడు. సుబ్బలక్ష్మి మూడు విచ్చురూపాయలూ, అయిదు పావలాలూ సుందరంచేతిలో పోసింది; సిగ్గు పడుతూ.

'తుమ్మాయిగారు! మీరు నాకు బాకీ ఉన్న మూడుమ్ముప్పావలా ఇదిగో తీసుకుంటున్నాను. ఇదిగో ఓ పావలా వీడికి కూలి ఇస్తున్నాను మిగతా పావలా ఇదిగో మీది' అన్నాడు సుందరం

కోపంతో, ఏడుపుతో తుమ్మాయి ఆపాదమస్తకం కంపించిపోయాడు. 'క్రూరుడివి సుందరం! ద్రోహివి సుందరం!...' అంటూ బోలెడు తిట్టుకుంటూ పెద్దపెద్ద అంగలువేస్తూ వెళ్ళిపోయాడు - సుందరం చేతిలోంచి లాక్కున్న పావలాని, నేలనేసి కొట్టేనంత విసురుగా జేబులో వేసుకుంటూ.

గుప్పిటలో డబ్బుని గుంపుకి చూపాడు సుందరం 'ఇదిగో తుమ్మాయి తీర్చిన అప్పు. దీనిమీద మీరందరూ పందెం కాసిన పదహారుంపావలా ఇలాఇవ్వండి సుబ్రహ్మణ్యంగారూ అన్నాడు సుందరం.

హాహాకారాలు చెలరేగాయి గాలిదుమ్ములా లేచాడు జగన్నాథం కూతురి మీద: 'నువ్వూ - నువ్వూ.. నీకు...నీకేమన్నా...ఈపళ్లు ఎందుకు కొన్నావూ? ఆ?...' అంటూ నాలిక బయటబెట్టి గుప్పిళ్లు బిగించాడు...తలుపుచాటునించి ఆయన భార్య అందుకుంది 'చాల్లెండి భాగోతం ...దానిమీది కలా ఒంటికాలిమీద లేచి

(56-వ. పేజీ చూడండి)





రవి వెజిటబుల్ హేరాయిల్ శిరోజములను పెంపొందించి, తుమ్మెద నలుపుగ నుంచి, కేశసౌందర్యమునకు తోడ్పడును.




రవి గ్లిసరిన్ సోపు, అన్ని కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగను కాంతిగలను ఉంచును.

సోల్ ఏజంట్లు: ది న్యూస్టార్ & కో.,
తండియార్పేట, 10, వైద్యనాథ మొదలి వీధి, మద్రాసు-21.

## ★ చిట్టిప్రశ్నలకు జవాబులు ★

పలచబడుతుందన్నమాట. ఆముదమే కాదు. ఏద్రవమేనా పలచబడుతుంది. అయితే నీరు ఉండేమాత్రము, వేడికి ఆనీరు ఇగిరి చిక్కబడుతుంది ఏదముకేనా.

—తెలుపు రంగులో ఏడురంగుల కిరణాలూ కలిసి ఉన్నాయి. అయితే అన్ని రంగులపాళ్ళూ సమానముకాదు. నీలమూ, నారింజా, ఎరుపూ ఎక్కువ. ఆకుపచ్చన వీటి తరువాత. కనక ఈ రంగులు ప్రధానంగా కనపడతాయి ఇంద్రధనుస్సులో. నలుపన్నది రంగుకాదు. రంగు లేకపోవడమే నలుపు.

—'చంద్రకాంత మణులు' చంద్రుని వెన్నెలకు ద్రవించడము మేమెరుగము. అది కేవలము కవుల ఊహ కాబోలు.

—పురుగు కుట్టినచోట మంట తగ్గించడానికి శరీరము కూడబెట్టే 'రక్షియే' దగ్గరు.

—బల్లి తోకలోకూడా మన వెన్నెముకలోలాగ నరాలుంటాయి. తోక తెగిపోగానే ఈ నరాలు జలదరి లాడతాయి. అంటే తోక కొట్టుకుంటుంది. అయితే జీవముతో సంబంధము తెగిపోవడమువల్ల తున్నశక్తి కాస్తా కొంతసేపటికి చల్లిపోఉంది.

—మునిగిపోడమూ తేలడమూ కేవలము ఒక వస్తువు బరువుమీద ఆధారపడదు. ఇత్తడి కానీ మునిగిపోతుంది. ఇత్తడిబిందె తేలుతుందికదా? ఒకవస్తువును నీటిమీద వెయ్యగానే ఆవస్తువు నీటిలో ప్రవేశించేభాగము మేరకు నీరు తొలిగిపోతుంది. ఈ కారణమువల్ల వస్తువుని తొలిగిన నీటిబరువంత శక్తిలో నీరు పైకి ఎత్తుతుంది. మంచుగడ్డ బరువుకన్న, అది నీటిలో మునిగితే తొలిగిపోయే నీటిబరువు హెచ్చు. కనక నీటి ప్లవనశక్తి మంచుగడ్డని తేల్చేస్తుంది. రాయి మునిగితే తొలిగిపోగల నీటిబరువు రాతిబరువుకన్నా తక్కువ. కనక రాయిమునుగుతుంది. రాతిని రాతిచిప్పలాగ తయారుచేస్తే దానివెడల్పైన పృష్ఠము నీటిలో దిగినకొద్దీ నీరు తొలిగిపోతూ, ఎప్పుడైతే రాతిచిప్ప బరువు, తొలిగిపోయిన నీటి బరువుకి సమానమౌతుందో అప్పుడు తేలడము మొదలుపెడుతుంది. అంటే ఒక వస్తువు తేలుతూన్నప్పుడు దాని బరువు, నీటిలో మునిగిఉన్న దాని భాగము తొలిగించిన నీటి బరువుకి సమానమన్నమాట. అందుకే ముక్కలాగ పడేస్తే మునిగే సీనారేకు దొప్పలాగ కొట్టి నీటిలో వేస్తే తేలుతుంది రాధాకృష్ణయ్యనాయుడుగారూ.

—నాస్తికులు అంటే దేవుడు ఉన్నాడని ఒప్పుకోనివారు. అయితే వేదాలు పరమప్రమాణగ్రంథాలని ఒప్పుకోనివారు నాస్తికులని మరొక అర్థము ఉంది.

—స్వర్గనరకాలా? చూచివచ్చినవారు లేనన్నాళ్ళూ వాటి ఉనికి అనుమానమే.

—రెక్కలాడించకుండా ఆకాశపథములో గద్దలూ, రాబందులూ పోగలగడము వాటి వేగమువల్లనే. అవి చాలా దూరముగా ఉండడమువల్ల ఆ వేగముయొక్క ఉధృతము మనకి ఆనదు.

—సముద్రపు నీరు నీలిరంగుగా ఉండడానికి కారణము ఆ నీటికణములు తమలో ప్రవేశించిన సూర్యుని వెలుగులోని నీలిరంగుని ఎక్కువగా విరజిమ్మడమే. దోసిడిలో సముద్రపు నీటిని తీసుకుంటే ఆ నీరు విరజిమ్మిన వెలుగుకంటె ఆ నీటికి అడుగున ఉన్న చేతిచర్మము పరావర్తనము చేసే వెలుగు బలమైనది కావడమువల్ల చేతికూపే కనబడుతుంది. ఆ నీటిని పారబోసినచో, ఆ కణాలలో దూరి మళ్ళీ వెనక్కి పరావర్తమైన వెలుగు తెలుపుకావడమువల్ల ఆ నీరు తెల్లగా కనబడుతుంది. తామరాకుమీది నీటిబొట్టు తెల్లగా మెరవదూ? ఇక్కడ గాలి అక్కడ తామరాకువంటిదే నాగేశ్వరరావుగారూ.

—కాస్మిక్కు కిరణాలంటే విశ్వాంతరాళములోనుంచి వచ్చే కిరణాలు. బహుశా తత్తుల్యమైన కిరణాలు హైడ్రోజను బాంబువల్ల కలగవచ్చును.

—కొండలా? కృత్రిమంగా పుట్టించడమా? లావాద్రవము అందేవరకూ నూతులు తవ్వితే, ఆ నూతుల్లోంచి లావా ఉబికి కొండల్ని పుట్టించగలదు. హిమాలయా పర్వతాల నెత్తిమీద పది హైడ్రోజను బాంబుల్ని పడేస్తే ఈ కొండ పిండి అయి ఆ పొడి చేరినచోట చిన్నకొండ పుట్టగలదు. ఇంతదాకా ఎందుకూ, అంతటా తవ్వి ఒకచోట పోశేస్తే 'కొండ' అవదూ? దక్షిణ అమెరికా పశ్చిమతీరం సముద్రపు పక్షుల రెట్టలుచేరి పెద్దపెద్ద గుట్టలు (చిన్నచిన్న కొండలు) ఏర్పడ్డవి ఉన్నాయి. గ్వానోలంటారు వీటిని.

## ★ ప్రయోజకుడు ★

(24-వ పేజీ తరువాయి)

పోతారెందుకు?...కొనమన్నదాన్ని. నేనా ఇవాళ సుందరానికి మన సుబ్బుల్నిచ్చి పెళ్లి చేయడానికి ప్రధానం జరుపుదాం అనుకుంటుంటే...అందుకని మామిడిపళ్లు కొనమన్నాను. మీరు రాగానే చెబుదాం అనుకుంటున్నాను. అంది సన్నగా.

పేరిశాస్త్రిగారు సులోచనాలు తగిలించుకుని పంచాంగం విప్పాడు. 'దివ్యమైన ముహూర్తం బాబూ! ఇవాళ. తనురిదే ఆలస్యం. సదస్యులు వచ్చారు.' అన్నాడు.

జువ్వలా లేచాడు జగన్నాథం. నిష్ప్రయోజకుడు కానీ దాచుకోలేనివాడు...'

'చాల్లే నాన్నా మీకన్నా నయమే' అంది సుబ్బులు.

చాలా చిత్రంగాలేదూ?...సరే నేను ముందుకొచ్చి తగులుకొన్నాను. 'ఏవడయ్యా నిష్ప్రయోజకుడు? అతనా మనవాడా?...హుఁ... తెలివంటే అతగాడిది. లౌక్యం అంటే అది..మీకు కాఫీలు ఇడ్లీలు పెట్టి, కబుర్లుచెబుతూనే చదరంగ ఆటలో మీ లోపాలు కనిపెట్టేసి, కిటుకులు నేర్చేసుకుని,—మీకు ఇంతవరకూ కర్చుపెట్టిందీ, మీదగ్గిర ఓడిపోయిందీ కలిపినదానికన్న నాలుగురాళ్ళు ఎక్కువే ఒడేసిలాగాడు మీదగ్గిర...పైగా తుమ్మాయిలాటి ఉద్దండుడి దగ్గర్నించి సవ్యంగా అప్పు వసూలుచేసి, దానిమీద పందేల రూపేణా పదహారు రూపాయలు గెల్చాడు. నీ కూతురికి ఇంతకన్న గొప్పవాడిని ఎక్కడ తెస్తావయ్యా? డబ్బుంది, తెలివి ఉంది, మంచి మనస్సు ఉంది,...లౌక్యం తెలుసూ...'

'అన్నిటికన్నా ముఖ్యం అయినది వాళ్ళిద్దరికీ ఇష్టం అయింది' అంది సుబ్బులక్ష్మి తల్లి తలుపుచాటునుంచి. సుందరం ముసిముసి నవ్వులతో జగన్నాథానికీ, నాకూ, కరణంగారికీ నమస్కరించాడు.

సుబ్బులు జడ ఎగరేసుకుని లోపలికి వెళ్లిపోయింది.

'అబ్బో! ఎంతలౌక్యం చూపావయ్యా! ఇక్కడకూడా అనుకుంటూ నేను ఇక్కడ నవ్వాను'

కథ ముగించారు సుబ్రహ్మణ్యంగారు. కథ విని, కిలకిల నవ్వింది పద్మ.

"నీకూ వస్తున్నాడులే, అలాటి మొగుడే. ఇంకో గంటలో...ఆమాటకొస్తే ఇతగాడు సుందరాన్ని మించిన సుగ్రీవుడు." అన్నారు సుబ్రహ్మణ్యంగారు. రామదాసుగారు సాభిప్రాయంగా చూశారు సుబ్రహ్మణ్యంగారి వంక.

"సుగ్రీవు డందంగా ఉంటాడా?" అంది పద్మ. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras